ప్రజాశక్తి
శుక్రవారం 6 సెప్టెంబర్ 2024



వరద బాధితులను ఆదుకోవాలి : సిఐటియు

నెల్లూరు : విజయవాడ వరద బాధితులకు విరివిగా విరాళాలు ఇచ్చి ఆదుకోవాలని సిఐటియు నగర కార్యదర్శి జి నాగేశ్వరరావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సిఐటియు నగర కమిటీ ఆధ్వర్యంలో గురువారం వరద బాధితుల సహాయార్థంగాంధీ బొమ్మ సెంటర్, ట్రంకు రోడ్, కాపు వీధి ప్రాంతాల్లో విరాళాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర అధ్యక్షులు ఎ శ్రీనివాసులు, నగర ఆఫీస్ బేరర్స్ కత్తి శ్రీనివాసులు, ఆర్ శ్రీనివాసులు, బి రాంబాబు, పి సుధాకర్, ఆటో వర్కర్స్ యూని యన్ నగర కార్యదర్శి పి మురళి, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నగర నాయకులు కామాక్షమ్మ, మల్లెమ్మ, సండే మార్కెట్ యూనియన్ నాయకులు పెరియతంబి, అర్జున్, టింబర్ ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు చంద్రన్న, సుబ్రహ్మణ్యం, అయ్యప్ప, కామాక్షి స్టీల్స్ ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు గురువారెడ్డి, శ్రీని వాసులు, ఆటో యూనియన్ నాయకులు సునీల్, లక్ష్మీపతి ఉన్నారు.

విరాళాలు సేకరిస్తున్న సిఐటియు నాయకులు

గణనాథునికి భలే గిరాకీ..!

-ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్‌తోనే తయారీ
-పర్యావరణ వేత్తలు ఆందోళన
-చందాల పేరుతో హడావుడి

గణనాథునికీ ప్రతేడాది గిరాకీ పెరుగుతోంది. భక్తులు ఎక్కువ కావడంతో బొమ్మల తయారీ దారులు భారీగా ధరలు పెడుతున్నారు. పర్యవరణానికి పెద్ద ప్రమాదమని తెలిసినా పెద్దగా పట్టించుకోవడం లేదు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్ వాడకం ద్వార అనేక ఇబ్బందులు వస్తాయని పర్యావరణ వేత్తలు పదే పదే హెచ్చరిస్తున్నా మారడం లేదు. మట్టి విగ్రహాల తయారీకి ప్రోత్సహించాల్సింది. గతంలో ఇదే ఒరవడి ఉండగా కేవలం వ్యాపారులు శ్రమ తగ్గించుకొని అచ్చులు పోసి, అందులో ప్లాస్టర్ ఆఫ్ నింపి భారీగా వ్యాపారాలు చేస్తున్నారు. దీనిని వ్యాపారం, వినోదం, ఉత్సాహం పేరుతో చూస్తున్నారే తప్ప ప్రమాదాన్ని పెద్దగా గుర్తించడం లేదని పర్యావరణ వేత్తలంటున్నారు.. ప్రభుత్వం మట్టి విగ్రహాలు తయారీని ప్రోత్సహించడంతోపాటు, చట్టం చేయాల్సిన అవసరం ఉంది.

ప్రజాశక్తి- నెల్లూరు ప్రతినిధి

వినాయక చవితి పెద్ద ఉత్సవంలా మారింది. కుల, మతాలకు అతీతంగా యువత పెద్ద ఎత్తున ఈ పండుగ చేసుకుంటుంది. ప్రతి పట్టణం, వీధులు, గ్రామాలు, వాడల్లో విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నారు. ఒకప్పుడు గ్రామానికి ఒకటో, రెండో ఉండగా, ఇప్పుడు ప్రతి వీధికీ ఒక విగ్రహంలా పరిస్థితి మారిపోయింది. ఒక్క నెల్లూరు నగరంలోనే ప్రతేడాది సుమారు 3 వేల విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నారు. జిల్లా వ్యాపితంగా మరో 3 వేల విగ్రహాలు సుమారుగా ఆరువేల విగ్రహాలు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇది పెద్ద వ్యాపారంగాను మారిపోయింది. పూలు, పండ్లు, టపాకాయలు, ఇతర వస్తువులకు మంచి గిరాకీ పెరుగుతోంది. ఇదే సమయంలో చందాల పేరుతోనూ పెద్ద ఎత్తున దండకాలు చేస్తున్నారు. ఒకప్పుడు మట్టి విగ్రహాలు తయారీ చేసే వారు వ్యాపారులు, ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. పెద్ద పెద్ద విగ్రహాలను హైదరాబాద్ నుంచి కొనుగోలు చేస్తున్నారు. ఒక్కో విగ్రహం రూ.2 నుంచి రూ.5 లక్షల వరకు పలుకుతోంది. నగరంలోని కాపువీధి, అయ్యప్పగుడి, వేదాయపాళెం, నిప్పో సెంటర్, వెంకటరమణాసెంటర్, బాలాజీ నగర్‌తో పాటు అనేక సెంటర్లల్లో ఒకరిని మించి ఒకరు విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నారు. రూ.ఐదు లక్షల నుంచి కోటి రూపాయల వరకు ఒక్కో ప్రాంతంలో ఖర్చు చేస్తున్నారు. ప్రజల విశ్వాసాన్ని వ్యాపారులు బాగా ఉపయోగించుకుంటున్నారు. జిల్లా వ్యాపితంగా కొందరు వ్యాపారులు ఉత్తర ప్రదేశ్, బీహార్, ప్రాంతాల నుంచి కూలీలను తీసుకొచ్చి ఇక్కడ బొమ్మలు తయారీ చేయిస్తున్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్‌తోనే అన్ని విగ్రహాలు చేస్తున్నారు. అచ్చులు తెచ్చి, అందులో ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్ మిశ్రమాన్ని పోస్తున్నారు. చూడడానికి విగ్రహాలు అందంగా ఉన్నప్పటికీ ఇవి పర్యావరణానికి ప్రమాదమని :హెచ్చరిస్తున్నారు. నీటిలో కరగపోవడం, నీటిలో ముంచినప్పుడు ఆ నీటిని తీసుకునే పశువులు, వ్యక్తులు అనారోగ్య పాలు కావడం వంటి ప్రమాదాలు జరుగుతాయని తెలస్తోంది. ప్రభుత్వం మట్టి విగ్రహాల తయారీకి ప్రత్యేక చొరవతీసుకోవాల్సి ఉంది. వ్యాపారులను చైతన్య పరచడంతోపాటు, నిర్వాహకులను మట్టి విగ్రహాల తయారీకి ప్రోత్సహించాల్సి ఉంది. లేదంటే భావి తరాలకు ఈ విధానం నష్టం చేకూర్చుతుందని పర్యావరణ వేత్తలు హెచ్చరిస్తున్నారు.

కలెక్టర్‌కు చెక్కు అందజేస్తున్న దృశ్యం

విశ్రాంత రెవెన్యూ ఉద్యోగుల దాతృత్వం

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లా విశ్రాంతి రెవెన్యూ ఉద్యోగులు విజయవాడలోని వరద బాధితుల సహాయార్థం ఆర్థిక సహాయం కలెక్టర్‌కు అందజేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. గురువారం జిల్లా రిట్కైర్డు రెవెన్యూ ఉద్యోగుల అసోసియేషన్ సభ్యులు కలెక్టర్ వారి చాంబర్లో సీఎం సహాయనిధికి రూ.1,10,116 చెక్కును కలెక్టర్ ఆనంద్‌కు అందించారు. అసోసియేషన్ ట్రెజరర్ నంబూరు మస్తానయ్య మరో రూ.15వేల చెక్కును సిఎంఆర్‌ఎఫ్‌కు జమ చేయాలని కలెక్టర్‌కు అందించారు. అధ్యక్షులు ముత్యం నరసింహులు, ప్రధాన కార్యదర్శి దూర్జటి వెంకట సు ధాకర్‌రావు, ట్రెజరర్ నంబూరు మస్తానయ్య, వైస్ ప్రెసిడెంట్ జనార్దన్‌రావు, వి.కష్ణారావు, రామలింగేశ్వరరావు ఉన్నారు.

మార్టిగేజ్‌పై హైకోర్టుకు వెళతా..

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

రాష్ట్ర వ్యాపితంగా మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో మార్టిగేజ్ కుంభ కోణం జరిగిందని, అధికారులు, నేతలను కొందరు కాపాడుతున్నారని, ఈ విషయంపై హైకోర్టుకు వెళతానని టిడిపి నేత ఆనం వెంకటరమణారెడ్డి అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో ఆయన కలెక్టర్‌ను కలిశారు. తమ వద్ద ఉన్న ఆధారాలు చూపించి, ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాపితంగా మార్టిగేజ్ విడుదల విషయంలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందన్నారు. నెల్లూరు నగరంలో జరిగిన అంశాలను సంబందించి ఆదాలతో బయటపెట్టానని తెలిపారు. ఇప్పటికే 75 ఫైల్స్ తీశానని, మరో 110 ఫైల్స్ ఉన్నాయన్నారు. ఒకే నెంబర్‌తో మార్టిగేజ్ రిలీజ్ చేశారన్నారు. రాష్ట్ర వ్యాపితంగా జరిగిన అవినీతిని బయటపెట్టానని ఇప్పటి వరకు ఒక్కరు విచారణ జరపలేదన్నారు. కనీసం పట్టించుకోలేదన్నారు. అందుకే తాను హైకోర్టును ఆశ్రయించనున్నట్లు తెలిపారు. సిబిఐ, లేదా సిఐడి విచారణకు ఆదేశించాలా ప్రయత్నం చేస్తామన్నారు. నెల్లూరు నగరంలో ఐదు మందిని అరెస్ట్ చేస్తే సమస్య పరిష్కారం కాదని, అందరినీ జైలుకు పంపుతానన్నారు. అప్పటి వరకు పోరాటం చేస్తానని తెలిపారు. అధికారులను ఎవరు కాపాడాలని చూసినా ఊరుకోనని తెలిపారు.

మీడియాతో మాట్లాడుతోన్న ఆనం వెంకటరమణారెడ్డి

హెడ్ కానిస్టేబుల్ సస్పెన్షన్

ప్రజాశక్తి-నెల్లూరు

కలువాయి మండల పోలీసు స్టేషన్‌లో డ్యూటీ విషయంలో రైటర్‌పై దాడిచేసిన కేసులో ఆ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ జేమ్స్‌ను ఎస్‌పి కృష్ణకాంత్ గురువారం సస్పెండ్ చేశారు. గతంలోనూ ఇలానే వ్యవహరించారని, క్రమశిక్షణ చర్యల్లో భాగంగా ఆయనపై వేటు వేసినట్లు తెలిపారు.

ట్రాక్టర్ బోల్తా -డ్రైవర్‌కు తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :మార్కెట్‌లో ధాన్యం విక్రయించేందుకు వెళ్తున్న ట్రాక్టర్ ప్రమాదవశాత్తు పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ డ్రైవర్ (రైతు) ప్రమాదం నుంచి బయటపడ్డాడు. ధాన్యం మాత్రం నేలపాలైంది. మండలంలోని కోవెరపాలెం గ్రామానికి చెందిన రైతు గానయ్య ట్రాక్టర్లో వరి ధాన్యాన్ని తీసుకుని వెళ్తుండగా పేడూరు గ్రామంలో ట్రాక్టర్ తిరగబడింది. ఈ ప్రమాదంలో రైతు గానయ్యకు ఎటువంటి ప్రమాదం సంభవించ లేదు. ధాన్యం నేలపాలు కావడంతో రైతు గానయ్య నష్టపోయారు. రహదారులు బాగలేక పోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని, మరమ్మత్తులు చేయించాలని రైతులు కోరుతున్నారు.

రాయితీపై కంది విత్తనాలు

ప్రజాశక్తి వలేటివారిపాలెం :రాయితీపైన మినుము, కంది విత్తనాలు అంబాటులో ఉన్నాయని, కావాల్సిన రైతులు సంబంధిత రైతు భరోసా కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేయించుకుని పొందాలని మండల వ్యవసాయ అధికారి ఎం హేమంత్ భరత్ కుమార్ తెలిపారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. కంది, మినుము విత్తనాలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.

పచ్చిరొట్టలతో భూసారం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :నవధాన్యాలైన పచ్చరొట్ట ఎరువులన్నింటిని కలిపి ఒకేసారి పొలంలో చల్లినట్లయితే భూసారం పెరుగుతుందని కెవికె శాస్త్రవేత్త శివ జ్యోతి వెల్లడించారు. గురువారం శివ జ్యోతి, ప్రాజెక్టు డైరెక్టర్ (ఆత్మ) శివ నారాయణ, సహాయ వ్యవసాయ సంచాలకులు రాజ్ కుమార్, మండల వ్యవ సాయ అధికారి శిరీష రాణి, తోటపల్లిగూడూరు మండ లంలోని వరి పొలాల్లో వేసిన పచ్చరొట్ట ఎరువులను పరి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమెతోపాటు సహాయ వ్యవసాయసంచాలకులు రాజ్ కుమార్ మాట్లాడారు.

వరద బాధితులను ఆదుకోవాలి : బుర్రా

ప్రజాశక్తి-కందుకూరు : వరదల్లో చిక్కుకుని ఇబ్బందులుపడుతున్న విజయవాడ ప్రజలను ఆదుకునే సహాయక చర్యల్లో వైసిపి శ్రేణులు, స్వచ్ఛంద సేవా సంస్థలు ప్రతినిధులు పాల్గొనాలని వైసిపి ఇన్‌ఛార్జి బుర్రా మధు సూదన్ యాదవ్ సూచించారు. గురువారం ఆయన ఇక్కడ మాట్లాడారు. వరద ప్రాంతంలో చిక్కుకున్న ప్రజలను మానవతా దృక్పథంతో ఆదుకోవాలని పార్టీ శ్రేణులకు సూచించారు.

మాట్లాడుతున్న మాజీ ఎంఎల్‌ఎ 'బుర్రా'

నైపుణ్యాభివృద్ధిపై శిక్షణ

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు కృషి విజ్ఞాన కేంద్రం విజ్ఞాన శాస్త్రవేత్త డాక్టర్ బి. నీహారిక కందుకూరు మండలం, పలుకూరు గ్రామంలో మహిళలకు పండ్లు, కూరగాయలతో విలువ ఆధారిత పదార్థాల తయారీపై నైపుణ్యాభివద్ధి శిక్షణ ఇచ్చారు. పండ్లతో తయారు చేసిన మిఠాయులపై ప్రథమ శ్రేణి ప్రదర్శనా చేశారు. నీహారిక మాట్లాడుతూ పండ్లు, కూరగాయలల్లో పీచు పదార్థాలు, సూక్ష్మ పోషకాలు (విటమిన్లు, ఖనిజాలు) ప్రత్యేక న్యూట్రాస్యూటికల్స్ సమద్ధిగా ఉంటాయన్నారు. రాష్ట్రంలో పండ్లు, కూరగాయలు ఉత్పత్తి సమద్ధిగా ఉన్నప్పటికీ, పండించిన పంటలో 30-40 శాతం వివిధ కారణాల వల్ల వినియోగానికి ముందే పాడైపోతు న్నాయన్నారు. ప్రస్తుతం పండ్ల ఉత్పత్తిలో 2 శాతం మాత్రమే ప్రాసెస్ చేయబడుతుందన్నారు. వీటికి విలువ జోడించుటవల్ల రైతులకు రెట్టింపు ఆదాయం పొందే అవకాశముందన్నారు.

హనుమంతరావుకు అభినందనలు

ప్రజాశక్తి -వలేటివారిపాలెం :అయ్యవారిపల్లి ఎంపియూపి పాఠశాలలో పనిచేస్తున్న ముతకని హను మంతరావు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. గురువారం జిల్లా కేంద్రంలో జరిగిన వేడుకల్లో ఆయన్ను అధికారులు, ఎంఎల్ఎ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి సన్మానించారు. మండల విద్యా శాఖ సిబ్బంది, సహచర పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

ప్రజాశక్తి -గుడ్లూరు : గుడ్లూరు సర్కిల్ పరిధిలోని వలేటివారిపాలెం, లింగసముద్రం, గుడ్లూరు మండలాల్లో వినాయకుని విగ్రహాల ఏర్పాటు చేయదలచుకున్నవారు పోలీసుల అనుమతి విధిగా తీసుకోవాలని గుడ్లూరు సర్కిల్ సిఐ మంగారావు తెలిపారు. స్థానిక పోలీస్టేషన్‌లో గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. వినాయకుని ఉత్సవాల సందర్భంగా మద్యం సేవించి శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. .

కొనసాగుతున్న పారిశుద్ధ్య పనులు

ప్రజాశక్తి-నెల్లూరు :వరద ముంపుకు గురైన విజయవాడను పూర్వస్థితికి తెచ్చేందుకు ప్రత్యేక కార్మిక బృందాలతో కృషి చేస్తున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నారాయణల ఆదేశాల మేరకు విజయవాడలోని 61 వ డివిజను శారదా స్కూల్ ప్రాంతం, శాంతి నగర్, ప్రశాంతి నగర్, వాంబే కాలనీ హెచ్ బ్లాక్ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను కమిషనర్ నేతత్వంలో గురువారం కొనసాగిచినట్లు తెలిపాం

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-నెల్లూరు

ఉపాధ్యాయులు డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణన్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని కలెక్టర్ ఒ. ఆనంద్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో గురు పూజోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా గురుపూజోత్సవం సందర్భంగా సర్వేపల్లి రాధాకష్ణన్ చిత్రపటానికి కలెక్టర్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, నగర మేయర్ పి.స్రవంతి జయవర్ధన్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గురుపూజోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యా యులుగా ఎంపికైన 60 మందిని ఘనంగా సత్కరించారు.

మాట్లాడుతున్న పోర్టు సిఇఒ జిజె రావు

తోటపల్లిగూడూరు :మండలంలోని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో గురువారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుక లు ఘనంగా జరిగాయి. సౌత్ ఆములూరు ప్రాథమి కో న్నత పాఠశాలలో ఉపాధ్యాయుల దినోత్సవం ఘనంగా ని ర్వహించారు. ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ చెరుకూరు సరళ హాజరయ్యారు. ఆమె మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయునిగా ఈ పాఠశాల నుండి ఎంపికైన కె.వసంత లక్ష్మిని అభినందించారు. గ్రామ ఉపసర్పంచ్ చావా సుధారా ణి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్. అహ్మద్ బా షా మాట్లాడారు. అనంతరం గ్రామ సర్పంచ్, ఉప సర్పం చ్, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మ న్, వైస్ చైర్మన్ లు వసంతలక్ష్మిని ఘనంగా సన్మానించారు.

ఉపాధ్యాయులు మార్గనిర్దేశకులు

జీవితంలో మంచిని నేర్పే మార్గ నిర్దేశకులు గురువులని ఆదాని కష్ణపట్నం పోర్టు సిఇఒ జిజే రావు పేర్కొన్నారు. గురువారం పోర్టులో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో జిజే రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణన్ సేవలను కొనియా డారు. సిఓ ఓ రాజన్ బాబు, అడ్మిన్ హెడ్ గణేష్ శర్మ, అడ్మిన్ ఏజి ఎం గంగా సతీష్, హెచ్ఆర్ అసోసియేట్ మేనేజర్ సిహె చ్ శ్రీకాంత్ పాల్గొన్నారు.తోటపల్లిగూడూరు ఎంపిడిఒ కార్యాలయంలో గురువా రం భారతరత్నం డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణన్ జన్మది నాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్ర మం ఘనంగా జరిగింది. ముఖ్య అతి థిగా ఎంపీడీవో ఆర్. కౌసల్య హాజం య్యారు. మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

నెల్లూరు : కొండాయపాళెం లోని నగర పాలక ప్రాథమిక పాఠశాల లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు యం భాస్కర్ రావును, హరీష్ ను, సోమశేఖర్ రావు ను, విద్యా వాలంటీర్ రాశి నటి ఘనంగా శాలువా కప్పి మొక్కలు బహు మతులు అందజేశారు.

శేషు స్కూల్లో :బుజ బుజ నెల్లూరు లోని శేషు స్కూల్లో ఉపా ధ్యాయ దినోత్సవ వేడుకలు వైభవోపేతంగా నిర్వహిం చారు. విశిష్ట అతిథిగా కెనరా బ్యాంక్ మేనేజర్ చైతన్య హాజరయ్యారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణన్ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఉపాధ్యాయులను సన్మా నించారు.కరస్పాండెంట్ శేషు మాట్లాడారు.నెల్లూరు రెడ్ క్రాస్ స్పాస్టిక్ సెంటర్ లో గురుపూజోత్సవ కార్యక్రమానికి ఎంఎల్‌సి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి హాజరాయ్యారు. నెల్లూరు రెడ్ క్రాస్ స్పాస్టిక్ సెంటర్ లో డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణన్ జయంతిని పురస్కరించుకొని గురుపూజోత్సవ కార్యక్రమం నిర్వహించారు.

వలేటివారిపాలెం :వలేటివారిపాలెం స్టేట్ బ్యాంకులో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులైన జై విద్యాసాగర్ రెడ్డి పద్మావతి లకు మేనేజర్ నరేష్ బాబు , సిబ్బంది గురువారం ఘనంగా సత్కరించారు గురుపూజోత్సవ సందర్భంగా వీళ్ళకు సాల్వలు వేసి గణ సత్కారం చేశారు వీళ్ళు పిసి పల్లి మండలం గుంటుపాడు తురకపల్లి ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తూ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన సందర్భంగా వీరికి స్టేట్ బ్యాంకులో ఘనంగా సత్కరించారు

లింగసముద్రం :లింగసముద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రంలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఐదు గురు ఉపాధ్యా యులను ఘనంగా సన్మానించారు. తహశీల్దార్ సీతా మహాలక్ష్మి, ఎంపీడీవో కట్టా శ్రీని వాసులు,మండల విద్యాశాధికారి -2 శివకుమార్, మొగిలిచర్ల ప్రధా నోపాధ్యాయులు కె. సూర్యప్రకాశ్ రావ ఉన్నారు.

కందుకూరు ఆక్స్‌ఫర్డ్‌లో..

కందుకూరు: పట్టణంలోని పామూరు రోడ్డు లో ఉన్న బిఆర్ ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థల వారి స్పోర్ట్స్ క్యాంపస్ నందు ఒలింపియాడ్ స్కూల్,జూనియర్ కాలేజి ల ఆధ్వర్యంలో గురువారం గురు పూజోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యాసంస్థల యాజమాన్యం.. ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సత్కరించి వారికి బహుమతులు అందజేశారు. ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడారు. విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి బాల భాస్కర రావు, బి నరేంద్ర బాబు,కాలేజి ప్రిన్సిపాల్స్ షాహుల్ హమీద్,ఇర్ఫాన్,స్కూల్ డీన్ రామారావు,స్కూల్ ప్రిన్సిపాల్స్ మల్లికార్జున,శె నజీర్, సునీత ఉన్నారు. కందుకూరు టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ఏర్పాటు చేసిన సభకు అధ్యక్షత వహించిన కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏడుకొండలు నరేంద్ర సమాజంలో ఉపాధ్యాయులు ఒక పాత్ర గురించి వివరించారు. ఉపాధ్యా యులు చెప్పే విషయాన్ని విద్యార్థిని విద్యార్థులు జాగ్రత్తగా ఆకలింపు చేసుకొని ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. కళాశాల తెలుగు అధ్యాపకులు డాక్టర్ కే. సుజాత భారత సమాజంలో ఉపాధ్యాయులకున్న కీలకమైన స్థానాన్ని వివరించారు. కెవి పద్మావతి, శ్రీ కష్ణశర్మ, శ్రీ రామకష్ణ, డాక్టర్ సిహెచ్ శ్రీనివాసరావు, డాక్టర్ పి రాజగోపాల్ బాబు, డాక్టర్ ఎం తిరుపతి స్వామి పాల్గొన్నారు.

కందుకూరు ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో..

ప్రకాశంలో.. ఒక ఉపాధ్యాయుని జన్మదినాన్ని దేశమంతా పండుగలా నిర్వహించుకోవడం అనిర్వచనీయమని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య పేర్కొన్నారు. గురువారం ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీలో అధ్యాపకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటువంటి ఉపాధ్యా యులను ఆదర్శంగా తీసుకోవాలని అభిలాషించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్. రవికుమార్, ఆర్ అండ్ డి,డిన్ డాక్టర్ లక్ష్మణ్ రావు నాక్ ఇన్ చార్జ్ డాక్టర్ కే. సుబ్బారెడ్డి, హెచ్.ఓ.డి లు డాక్టర్ సూరియా షిహాబ్, ఎం.ఎం.రాయుడు, డాక్టర్ జి.పున్నారావు, డాక్టర్ శర్మ, డాక్టర్ సురేష్, మీరా షరీఫ్ పాల్గొన్నారు.

ఉలవపాడు : సాయి పాఠశాలలో గురు పూర్ణోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ కేశవరెడ్డి వెంకట శేషమ్మ మాట్లాడారు. ప్రిన్సిపాల్ ఎల్. మౌనిక, ఉపాధ్యాయులు, విద్యార్థిని ,విద్యార్థులుపాల్గొన్నారు.

గుడ్లూరు : గుడ్లూరు మండలంలో పనిచేస్తున్న ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఐదుగురు ఉపాధ్యా యులకి స్థానిక విద్యా వనరుల కేంద్రంలో శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. మండల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో గురువారం జరిగిన ఈ కార్యక్రమానికి హాజరైన ఎంఈఓ గోవర్ధన్ మాట్లాడారు. దేశానికి రాజైనా ఒక గురువుకి శిష్యుడేనని, గురుశిష్య సంబంధం భవిష్యత్ తరాలకు ఆదర్శనీయం కావాలని విశ్రాంత ఏఎస్ఐ షేక్ మహబూబ్ బాషా పేర్కొన్నారు. పీ.హెచ్.పీ అసోసియేషన్, రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో డైకస్ రోడ్డు సెంటర్ లోని రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

రోబోటిక్ సర్జరీతో మంచి ఫలితాలు..!

ఆధునిక పద్ధతుల్లో జాయింట్ రీప్లేస్‌మెంట్ - డాక్టర్ ఎం. శశిధర్‌రెడ్డి

ప్రజాశక్తి -నెలూరు ప్రతినిధి :జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జరీలలో మానవ తప్పిదాలను తగ్గించడంతోపాటు కణజాల నష్టాన్ని తగ్గించడం, రోగి వేగవంతంగా కోలుకోవడం కోసం జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జరీల కోసం రోబోటిక్ వ్యవస్థను అభివృద్ధి చేశారని డాక్టర్ ఎం శశిధర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. జాయింట్ రీప్లేస్ మెంట్ సర్జరీలలో నేడు రోబోటిక్ విధానం ఎంతో విలువైన మార్గంగా మారిందన్నారు. ఉదాహరణకు కారు సెల్ఫ్ డ్రైవింగ్‌కు వాడే మొబైల్ యాప్స్ సిరి, అలెక్సా మాదిరిగా ప్రజలు తమ పనులను మెరుగ్గా చేయడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ప్రధానంగా జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జరీలలో రోబోటిక్ విధానం ఎంతో అత్యుత్తమైందన్నారు.

రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్ అంటే..

ఒకప్పుడు ఆర్థోపెడిక్ సర్జరీలు, వైద్యులు సాంప్రదాయ పద్ధతుల్లో చేసేవారు. ఈ విధానంలో జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జరీకి సంబంధించి వైకల్యాలను అంచనా వేయడం ఎముకకు ఎంత మేర కోత పెట్టాలో వైద్యులు స్వయంగా పరిశీలించేవారని శశిధర్‌రెడ్డి పేర్కొన్నారు. జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జరీలలో రోబోటిక్ విధానం ప్రవేశించిన తర్వాత వైకల్యం శాతాన్ని ఖచ్చితంగా నిర్ధారించడమే కాకుండా, కృత్రిమ మేధస్సుతో సర్జరీకి అవసరమైన మ్యాప్‌ను తయారుచేసి, ఇంప్లాంట్స్‌ను అమర్చడానికి అనువైన ప్లేస్‌మెంట్‌ను వందశాతం ఖచ్చితత్వంతో నిర్ధారిస్తుందన్నారు.

ప్రయోజనాలు ఇవీ : ఈ రోబోటిక్ విధానంలో ఇంప్లాంట్స్ ఖచ్చితమైన ప్రదేశంలో అమర్చబడతాయన్నారు. పాత పద్ధతుల్లో మోకాటి ఆపరేషన్లు చేయించుకున్న కొంత మంది అసంతృప్తిగా ,వివిధ రకాల ఇన్‌ఫెక్షన్లు ఎదుర్కొన్నట్లు గుర్తించామన్నారు. అదే రోబోటిక్ విధానంలో జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జరీ చేయించుకున్న వాళ్లు పూర్తి స్థాయి సంతోషంతో పాటూ ఎలాంటి ఇతర సమస్యలు ఎదుర్కొన్నట్లు ఎక్కడా మా దృష్టికి రాలేదు, పూర్తి స్థాయిలో వారు సంతృప్తిని వ్యక్తం చేసినట్లు తెలిపారు. వైద్యులు శస్త్ర చికిత్సలు చేసే విధానాన్ని రోబోటిక్ గణనీయంగా మెరుగు పరిచిందన్నారు. భవిష్యత్తులో రోబోటిక్ లో ఇంకా అధునాతన, తాజా పరిజ్ఞానం నానుందని ఆయన తెలిపారు.

డాక్టర్ ఎం శశిధర్‌రెడ్డి

ఉత్తమ హెచ్‌ఎం మాల్యాద్రికి అభినందనలు

ప్రజాశక్తి - లింగసముద్రం :జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా ఎంపికైన గొర్రెపాటి మాల్యాద్రికి మేదరమెట్ల పాలెం గ్రామ సర్పంచ్ కూరపాటి మాధవి ఆమె భర్త తెలుగుదేశం పార్టీ నాయకులు కూరపాటి శ్రీని వాసులు అభినందనలు తెలిపారు. తమ బాబాయ్ ఉపాధ్యాయ వత్తిలో చేరినప్పటి నుండి వెలుగులతో కూడిన విద్యను అందిస్తూ ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దారనీ సర్పంచ్ అన్నారు. గురువారం నెల్లూరులో జరిగిన గురుపూజోత్సవం వేడుకల్లో మాల్యాద్రిని కలెక్టర్ ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు.

మాల్యాద్రిని సన్మానిస్తున్న దృశ్యం

ఇసుక ట్రాక్టర్లు సీజ్

ప్రజాశక్తి-గుడ్లూరు : ఎలాంటి అనుమతులు లేకుండా మండలంలోని నరసాపురం దగ్గర నుంచి మూడు ఇసుక లోడు ట్రాక్టర్లు కావలికి తరలిస్తుండగా సెబీ అధికారులు స్వాధీనం చేసుకుని గురువారం గుడ్లూరు పోలీసులకి అప్పగించారు. ఇసుక అక్రమంగా తరలిస్తున్న వారిపై కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సి మంగారావు వెల్లడించారు.

లింగసముద్రం : వీఆర్ కోట మన్నేరు నుంచి గురువారం తెల్లవారుజామున 3గంటల సమయంలో లింగసముద్రం ఎస్ఐకి వచ్చిన సమాచారం మేరకు తన సిబ్బందితో కలిసి మన్నేరు వాగు నుంచి తరలిస్తున్న ట్రాక్టర్లను అదుపులోకి తీసుకున్నారు.అక్రమ ఇసుక రవాణా చేస్తున్న 3 ట్రాక్టర్లను లింగసముద్రం పోలీస్టేషన్‌కు తరలించి డ్రైవర్లపై కేసు చేసినట్లు ఎస్ఐ మహమ్మద్ సుభాని చెప్పారు.

దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు షైన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఊరి బయట శివారు ప్రాంతాల్లో నివసిస్తున్న పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. ఫౌండేషన్ ప్రెసిడెంట్ రహీం మాట్లాడారు. ఫౌండేషన్ ప్రతినిధులు నయీమ్ బాషా, వెంకటేశ్వర్లు, కరీముల్లా రాయ్, పాల్గొన్నారు.

7న అంకమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పట్టణంలో ఉన్న అంకమ్మ తల్లి అమ్మవారి ఆలయ పునర్నిర్మాణ ప్రథమ వార్షికోత్సవం ఈనెల 7వ తేదీ శనివారం జరుగుతున్న సందర్భంగా, వివిధ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి కష్ణవేణి తెలిపారు.ఈ మేరకు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

విద్యార్థుల భవిష్యత్తుకు పెద్దపీట

ప్రజాశక్తి-నెల్లూరు : విద్యార్థుల భవిష్యత్తే ఆకాష్ బైజూస్ లక్ష్యమని ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ (ఏఈఎస్ఎల్) నిర్వాహకులు పేర్కొన్నారు. గురువారం నగరంలోని కిమ్స్ హాస్పిటల్ ఎదురుగా ఉన్న ఆకాష్ బైజూస్ క్యాంపస్లో అంతే-2024 స్కాలర్షిప్ పరీక్ష నిర్వహణపై పాత్రికేయులసమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఏఈఎస్ఎల్ అసిస్టెంట్ డైరెక్టర్ కెఎస్ఆర్ఎస్ సుబ్రహ్మణ్యం, ఏరియా ఆపరేషన్స్ హెడ్ వి. అర్జున్, నెల్లూరు బ్రాంచ్ మేనేజర్ ఎస్. రాజశేఖర్ రెడ్డిలు పాల్గొని మాట్లాడారు. దేశవ్యాప్తంగా పేద విద్యార్థులకు నీట్, జేఈఈ కోచింగ్ అందించడంలో భాగంగా విద్యార్థులకు తమ సంస్థ ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఆకాష్ నేషనల్ టాలెంట్ హంట్ ఎగ్జామ్ (అంతే) - 2024 జాతీయ స్కాలర్షిప్ పరీక్షలను అక్టోబర్ 19 నుంచి 27వ తేది వరకు నిర్వహించనున్నామని తెలిపారు.

పోషకాహార వారోత్సవాలు

ప్రజాశక్తి ఉలవపాడు : పౌష్టికాహార వారోత్సవాల్లో భాగంగా ఆత్మకూరు పంచాయతీలోని ఆది ఆంధ్ర కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం చిన్నారుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కరేడు సెక్టార్ సూపర్‌వైజర్ ఎం నాగలక్ష్మి పాల్గొని మాట్లాడారు. చిరు ధాన్యాలను ప్రదర్శించారు.అంగన్వాడి కార్యకర్తలు సుజాత,లత, శేషమ్మ

కందుకూరు : పట్టణంలోని కేసులగుంట కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో గురువారంపౌష్టికాహార వారోత్సవాలు జరిగాయి. పౌష్టి కాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్య వంతంగా ఉంటారని కందుకూరు సిడిపిఒ శర్మిష్టా తెలిపారు. సూపర్‌వైజర్ లక్ష్మీదేవమ్మ ,అంగన్వాడి కార్యకర్తలు సుభాషిణి, రాజేశ్వరి, బల్లిపల్లి పద్మావతి, ఎఎన్ఎం శాంతి ఉన్నారు.

లింగసముద్రం : పెద్దపవని సెక్టార్ పరిధి లోని పెద్దపవని -2,3, మిట్టపాలెం, జంగాలపల్లి, మేదరమెట్ల పాలెం అంగన్ వాడీ కేంద్రాల పోషణ మహ కార్యక్రమంలో పోషణ భిపడాభీ అనే కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఉలవపాడు సిడిపిఒ అరుణ అవగాహన కల్పించారు. సూపర్‌వైజర్ నాగలక్ష్మి, అంగన్‌వాడీలు సుజాత,ఎ. జ్యోతి, రమణ,సయ్యద్ సుల్తాన్ ఖాదరమ్మ పాల్గొన్నారు.

వరద సహాయ నిధి వసూళ్లు

మనుబోలులో విరాళాలు సేకరిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-మనుబోలు: మనుబోలు మండలం విజయవాడ వరదసహాయ నిధి వసూలు చేయడమైనది. సిపిఎం సీనియర్ నాయకులు కటికాల వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి బి దేవదాసు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బీసీ భాస్కర్, భవన నిర్మాణ కార్మిక సంఘం మాములు నరసయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మాస్ వెంకటేశ్వర్లు, అల్లూరు రమణయ్య, పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ప్రజాక్షేత్రంలో ప్రజా సమస్యలపై ప్రజా అవసరాలపై ముందుగా స్పందిస్తూ తమ సహకారం అందించే సిపిఎం ఇటీవల ఆంధ్రప్రదేశ్ లోని ప్రధాన నగరమైన విజయవాడ పరిసరాల్లో వరద బీభత్సంతో ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలను చూసి విజయవాడ వరద బాధితుల సహాయార్థం కోసం సిపిఎం పట్టణ శాఖ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు నడుము బిగించి బుధవారం ఆర్టీసీ బస్టాండ్ నుండి మున్సిపల్ బస్టాండ్ వరకు పలు వీధులలో రెండు గంటల పాటు విరాళాలు సేకరించారు. ఈ విరాళాల సేకరణలో రూ.25 వేల రూపాయలు విరాళాలు సేకరించారు. గురువారం సిపిఎం కార్యాలయం (చెర్లో రమణారెడ్డి భవన్) విరాళాలు సేకరించిన నగదును తమ పార్టీ జిల్లా కార్యదర్శి మూలం రమేష్, సిఐటియు జిల్లా కార్యదర్శి అజయ్ కుమార్‌లకు అందజేశారు.కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు, జిల్లా కౌలు రైతు సంఘం నాయకులు గంటా లక్ష్మీపతి , కొండా లక్ష్మయ్య, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం జిల్లా కార్యదర్శికి విరాళాలు అందజేస్తున్న దృశ్యం

వరద బాధితులకు సిఎం, మంత్రుల సేవలు భేష్

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ :విజయవాడలో అకాల వర్షాలకు వచ్చిన వరదలకు జనజీవనం ఇబ్బందులు పడుతుండ డం చూసిన సిఎం చంద్రబాబు నాయుడు, మంత్రి ఆనం. రామనారాయణ రెడ్డిల సేవలు భేష్ అని ఆత్మకూరు టిడిపి నేత తుమ్మల చంద్రారెడ్డి తెలిపారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ విజయవాడలో వచ్చిన అకాల వరదలకు రాత్రి పగలు తేడా లేకుండా సహాయ కార్యక్రమాలలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి ఆనం. రామ నారాయణరెడ్డి లు ముమ్మరంగా పాల్గొని ప్రజలకు ధైర్యం తెలిపారు. అధికారులను అప్రమత్తం చేస్తూ ప్రజలకు సహాయ కార్యక్రమం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు .వీరు వారి వయస్సును , ఆరోగ్యానికి కూడా లెక్కచేయకుండా వరద ప్రభావిత ప్రాంతంలోనే రాత్రి పగలు బురద నీటిలోనే ప్రయాణం చేస్తూ వారితోనే ఉండడం పార్టీ కార్యకర్తలుగా మాకు తాము ఎంతో గర్వపడుతున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి ఇచ్చిన ప్రకటనతో ప్రతి ఒక్కరు బాధితులకు సహాయం చేసేందుకు ముందుకు రావాలని ప్రభుత్వానికి విరాళాలు అందించాలని వారు కోరారు.

తుమ్మల చంద్రారెడ్డి

విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ :ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ఆత్మకూరు పట్టణంలోని ఏలైట్ కాలనీ లో నియోజకవర్గస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఎలైట్ బ్యాడ్మింటన్ క్లబ్ ఆధ్వర్యంలో నియోజకవర్గ ఉపాధ్యాయులకు పోటీలు నిర్వహించారు. 12 జట్లు పోటీలో పాల్గొన్నాయి. ఇందులో ప్రథమ బహుమతి .ఎస్ మస్తానయ్య,ఆర్. రామకష్ణ, ద్వితీయ బహుమతి ఎ. వెంకటేశ్వర రెడ్డి సి.వి.రెడ్డి ,తతీయ బహుమతి శివరామిరెడ్డి ,మల్లికార్జున్ నాలుగో బహుమతి. సుధాకర్ , దశరథలు పొందారు. ఎలైట్ బ్యాడ్మింటన్ క్లబ్ ఉదయ భాస్కర్ ,కృష్ణ ,సుభాన్,రాజా,వెంకట రమణారెడ్డి, నాగినేని మస్తానయ్య తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన వారికి ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు.

ఆహార పొట్లాలు పంపిణీ

ప్రజాశక్తి-కావలి: కావలి సంయుక్త సేవా సంస్థ ద్వారా విజయవాడ 17వ డివిజన్ తారకరామా నగర్లో ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో వరద బాధితులకు గురువారం సంయుక్త సేవా సంస్థసభ్యులు, దాతలు, వివిధ స్వచ్ఛంద సంస్థల సహకారంతో 800 మందికి భోజనం, తదితర వస్తువులను అందజేశారు.

ఈ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే దగ్గుమాటి వెంకట కృష్ణారెడ్డితో పాటు సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర సేవలు అందించడం జరిగింది.ఈ సందర్భంగా కావలి శాసన సభ్యులు దగుమాటి వెంకట క్రష్ణా రెడ్డి మాట్లాడుతూ సంయుక్త సేవా సంస్థను స్థాపించిన సురేంద్ర నిరుపేద అయినా కూడా సేవా కార్యక్ర మాల్లో మాత్రం దాతల సహకా రంతో నిరంతరం చేయడం గొప్ప విషయం అని అన్నారు. సంయుక్త సేవా సంస్థ ద్వారా చేస్తున్న సేవలు అభినందనీయని పేర్కొన్నారు.ఇంకో రెండు మూడు రోజుల్లో 17వ డివిజన్లో పరిస్థితి అదుపులోకి వస్తుందని తెలిపారు.ఈ సంద ర్భంగా వరద బాధితులకు సాయం అందజేసిన దాతలం దరినీ అభినందిస్తున్నానని తెలిపారు తమ సంస్థ సభ్యులు ఎంవిఎస్ ప్రసాద రావు, ఖాదర్‌బాషాలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజ చేస్తున్నామని తెలిపారు.

చెత్త సంపద కేంద్రంలో పరిశీలన

ప్రజాశక్తి-సంగం: పట్టణంలో చెత్త సంపద కేంద్రాన్ని జిల్లా పంచాయతీ అధికారి సుస్మితా రెడ్డి గురువారం పరిశీలించారు.చెత్త సంపద కేంద్రం వద్ద పంచాయతీ కార్యదర్శుల తో సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో నిరుపయోగంగా ఉన్న 517 చెత్త సంపద కేంద్రాలను వినియోగంలోకి తెచ్చి ఎరువులు తయారు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.అక్టోబర్ 2 నాటికి యుద్ధ ప్రాతిపదికన చెత్త సంపద కేంద్రాలు ప్రారంభించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు.డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు విజయవాడ వరద బాధితుల సహాయ చర్యల కోసం జిల్లా నుంచి 60 టీములు పంపించామన్నారు.వర్షాకాలం నేపథ్యంలో గ్రామాల్లో పారిశుధ్య పనులు వేగవంతం చేస్తున్నామని తెలిపారు.

శాంతి భద్రతలకు ఆటంకం కలిగించొద్దు

ప్రజాశక్తి-దగదర్తి:వినాయక చవితి పండుగను శాంతి భద్రతలకు అనుకూలంగా నిర్వహించుకోవాలని దగదర్తి ఎస్ఐ జంపాని కుమార్ కోరారు. వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో మండలం వాసులందరూ జరుపుకోవాలని మండల వాసులకు వినాయకుని ఆశీర్వాదాలు అందాలని తాను కోరుకుంటున్నట్లు తెలిపారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించిన వారిని ఎంతటి వారైనా వదిలే ప్రసక్తి లేదన్నారు. భక్తిశ్రద్ధలతో పూజలకు పోలీస్ శాఖ వారు ఎలాంటి అభ్యంతరాలు తెలపరని పేర్కొన్నారు ఆన్లైన్లో వినాయక విగ్రహాల అనుమతి కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు.

మట్టి వినాయక ప్రతిమలను వాడండి

ప్రజాశక్తి-కావలి వినాయక చవితి తరచుగా వర్షాకాలంలో వస్తుంది కావున మట్టి వినాయక ప్రతిమలను వాడితే పూజలు పూర్తయ్యాక ఆ బొమ్మలను కాలువల్లో కానీ, నీటి గుంటలలో కాని,చెరువుల లో కాని, సముద్రంలో కాని నిమజ్జనం చేస్తే సులభంగా నీటిలో కరిగి పోతుంది. దీని వల్ల నీరు, వాతావరణం కాలుష్యం, ప్రక్రతి విక్రృత రూపం లాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు అవకాశం ఉంటుంది. అంతేకాకుండా మత్యసంపద కూడా కాపాడుకోవచ్చు. అలా కాకుండా రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తయారు చేసేవిగ్రహాలవల్లపర్యావరణానికి తీరని లోటని క్యాన్సర్ లాంటి వ్యాధులు సంక్రమించే అవకాశం ఉంటుంది అని సామాజిక కార్యకర్త ఐ.సాయి ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.

. కిట్లు పంపిణీ

ప్రజాశక్తి-కావలి:కావలి పట్టణం ప్రగతినగర్ కు చెందిన మొగిలిగుండ్లఅంకయ్య పూరిల్లు ఇటీవల అగ్నిప్రమాదంలో కాలిపోయింది. కావలి శాసన సభ్యుల కార్యాలయం ఇచ్చిన సమాచారం మేరకు బాధితుని కుటుంబానికి గురువారం తక్షణ సహాయం మేరకు రిలీఫ్ కిట్.ను అందజేశారు. ఈ రిలీఫ్ కిట్ లో 35 పాత్రలతో కూడిన వంటసామగ్రి, టార్పాలిన్, రెండు దుప్పట్లు తదితర వస్తువులు ఉన్నట్లు రెడ్ క్రాస్ విపత్తు నిర్వహణ విభాగ కన్వీనర్ బీదా లక్ష్మీనంద తెలిపారు.

పలుచోట్ల ఉపాధ్యాయ దినోత్సవం

ఆత్మకూరులో

కావలి డిబిఎస్‌లో

బిట్రగుంటలో

మర్రిపాడులో

సంగంలో డ్యాన్స్ చేస్తున్న విద్యార్థినులు

వరికుంటపాడులో

ఉదయగిరిలో

జలదంకిలో

ప్రజాశక్తి-ఉదయగిరి

మండలంలో వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న ఏడు మంది ఉత్తమ ఉపాధ్యాయులకు గురువారం మండల విద్యాధికారి 2 తోట శ్రీనివాసులు అవార్డులు అందజేసి అభినందించారు. స్థానిక స్త్రీ శక్తి భవనంలో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు అందజేశారు. బి రమణయ్య ఎస్ జి టి తెలుగు ఎంపీపీ ఎస్ అప్ప సముద్రం, ఎస్ ప్రశాంతకుమారి ఎస్ జి టి తెలుగు పుల్లాయపల్లి, ఎల్ సి విజయ్ కుమార్ ఎస్ జి టి తెలుగు ఎంపీపీ ఎస్ దేకూరుపల్లి, ఎస్.కె సైబా సుల్తానా బేగం ఎస్ జి టి ఎం పి యు పి ఎస్ ఉదయగిరి బీసీ ఉర్దూ, ఎస్.కె జమీర్ అహమ్మద్ ఎస్ ఏ పి ఎస్, ఎంపీయుపిఎస్ వెంక కెసి మాల కొండయ్య టరావుపల్లి, జిల్లా పరిషత్ హై స్కూల్ వెంగళరావు నగర్, కే రమణయ్య సి ఆర్ ఎం టి మండల విద్యాధికారి కార్యాలయం ఉదయగిరి వీరికి ఉత్తమ ఉపాధ్యాయులుగా ప్రశంసా పత్రాలు అందజేసి సత్కరించారు. మరింత అంకితభావంతో పనిచేసే స్ఫూర్తిదాయకంగా మెలిగి మరిన్ని అవార్డులు అందుకోవాలని మండల విద్యాధికారి శ్రీనివాసులు ఆకాంక్షిం చారు.

ప్రజాశక్తి-అనంతసాగరం

ఓ నమాలు నేర్పిన గురువులే మనకు ఆదర్శమని మండల పరిషత్ అభివద్ధి అధికారి ఏ మధుసూదన్ రావు పేర్కొన్నారు. మండల కార్యాల యంలో గురువారం మండలా ధికారులు ఎం జానకిరామ్, కాటంరెడ్డి ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన ఉపా ధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీఓ మధుసూదన్ రావు, ఎంపీటీసీలు రాపూరు సుజాతమ్మ, సుధాకర్ రెడ్డి, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు పాపిశెట్టి నరసింహులు హాజరయ్యారు.

ప్రజాశక్తి-కావలిలో

శ్రీ సాయి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో

కావలి తాలూకా రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకష్ణన్ చిత్రపటానికి పూలమాలేసినివాళు లర్పించారు. వక్తలు రాధాకష్ణన్ జీవితం,సాధించిన విజయా లను గురించి వివరించారు. ఈ సందర్భంగా 7 మంది విశ్రాంత ఉపాధ్యాయులుఆర్. వి. ఎన్.ప్రసాదరావు, అన్నారం వెంకటేశ్వర్లు,సి. సుధాకర్రావు,జి. వరప్రసాద్,కే. రెడ్డప్ప,జి. చంద్రశేఖర్, ఆళహరి వెంకటస్వామి, ఒకరు ప్రస్తుతం పనిచేస్తున్న ఉపా ధ్యాయుడు రోశయ్యకు సత్కారాలు చేశారు.

విట్స్‌లో

విట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం "టీచర్స్ డే" కార్యక్రమం నిర్వహిం చారు.డాక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు మంచిని ఆదర్శంగా తీసుకొని జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

జవహర్ భారతి డిగ్రీ కళాశాలలో

స్థానిక జవహర్ భారతి డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమాన్ని గురువారం కళాశాలలోని శంకరన్ సెమినార్ హాల్లో కళాశాల మెరిట్ స్టూడెంట్ కౌన్సిల్ ఆధ్వర్యంలో విద్యార్థులు నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వోదయ రెక్టార్, కరస్పాండెంట్ డి.వినయ్ కుమార్ రెడ్డి సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. రెక్టార్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణను కలిగి ఉండాలని సర్వేపల్లిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

కళాశాల ప్రిన్సిపల్ డా.పి.సుబ్రహ్మణ్యం నాయుడు, ఆర్. వ. ల్యాద్రి డి.ఆర్.చిత్రపటానికిపూలమాలతో నివాళు లర్పించారు. కార్యక్రమం లో కళాశాల విద్యార్థులందరూ పాల్గొని అధ్యాపక సిబ్బందిని సత్కరించారు.

మండలంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహిం చడం జరిగింది. ఈ కార్యక్రమం లో కావలి మండల ఎంఇఒ లు బండిగోవిందయ్య, సిహెచ్ వెంకటసుబ్బయ్య ఉపాధ్యాయుల గొప్పతనం , వారి వృత్తి ధర్మాన్ని గురించి మాట్లాడారు. కార్యక్రమంలో మండలంలోని ఉపాధ్యాయ యూనియన్లు ఏ పి టి ఎఫ్ 257, ఏ పి టి ఎఫ్ 1938, బి టి ఏ ,యుటిఎఫ్ వైఎస్సార్.టిఎఫ్ ,అపస్ ,ఏ.పి.టి.ఏ.తదితర యూనియన్ ల ఆధ్వర్యంలోఈకార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

బిసి బాలుర హాస్టల్లో

వెంగళ్ రావునగర్, కావలి లోని డివిజన్ సహాయ బిసి సంక్షేమాధికారి కార్యాలయంలో కావలి బిసి బాలుర వసతిగహంలో ఏ .సాల్మాన్ రాజు ప్రియ, వసతి గహసంక్షేమాధికారి సొల్మన్ రాజు ప్రియను, ఆత్మీయంగా ఘనంగా సత్కరించి, వారు చేసిన సేవలు కొనియాడారు. కావలి పాత ఊరు పురపాలక సంఘ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ (గణితం) ఎన్‌సిసి ఆఫీసర్‌గా పనిచేయుచున్న షేక్. మస్తాన్ వలి ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్నిక య్యారు.కలెక్టర్ ఆవరణలో తిక్కన ప్రాంగణంలో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ ఒ ఆనంద్ ,ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి సన్మానం చేశారు.

మొమెంటో, సర్టిఫికెట్ అందుకోవడం జరిగింది.

డిబిఎస్‌లో

జీవితానికి సత్యాన్ని, జ్ఞానాన్ని అందించగలవ్యక్తిఉపాధ్యాయుడు అని డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాల కరెస్పాండెంట్ దామిశెట్టి. సుధీర్ నాయుడు పేర్కొన్నారు. గురువారం డి.బి.ఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకొని జరుపుకొనే ఉపాధ్యాయ దినోత్సవాన్ని గురువారం ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా దామిశెట్టి. సుదీర్ నాయుడు మాట్లాడుతూ ఉపాధ్యాయ స్థాయి నుంచి భారత్ అత్యున్నత పదవి అయిన రాష్ట్రపతి స్థాయి వరకు ఎదిగిన భారతరత్న పురస్కారాన్ని పొందిన మహోన్నతి వ్యక్తి నేటి ఉపాధ్యాయులకు,విద్యార్థులకు అదర్శప్రాయుడు అని అన్నారు. ఆయనను ఈ టీచర్స్ డే నాడు స్మరించుకోవడం మన కర్తవ్యం అని తెలియజేశారు.కార్యక్రమ:లో కళాశాల పరిపాలన అధికారి జి. రమేష్ బాబు; అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు, అధ్యాపరకేతర సిబ్బంది; విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-జలదంకి

శ్రీ సాయి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో జలదంకి క్యాంపస్‌లో టీచర్ డే కార్యక్రమాన్ని శ్రీ సాయి కరస్పాండెంట్ బత్తిన అయ్యల రెడ్డి సమక్షంలో ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు అందరూ కలిసిమెలిసి ఒక కుటుంబంలాగా ఈకార్యక్రమాన్ని టీచర్స్ డే గా ఒక వేడుకగా జరుపుకున్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి

ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా గురువారం జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉదయగిరి మండలానికి చెందిన షేక్ ఖాదర్ బాషా, పఠాన్ సంధాని బేగంలు నెల్లూరు జిల్లా కలెక్టరు ఓ.ఆనంద్ చేతులమీదుగా జిల్లా అవార్డు ప్రశంసా పత్రం, మెమెంటో అందుకున్నారు. దంపతులైన వీరిద్దరూ ఒకేసారి జిల్లాస్థాయిలో అవార్డు అందుకోవడం పట్ల అందరూ ఆసక్తి కరంగా చర్చించు కొన్నారు. జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ , జిల్లా విద్యాశాఖాధికారి రామా రావు , సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి ఎంఎల్సీ పి.చంద్రశేఖర్ రెడ్డి, ఏపీసీ ఉషారాణి తదితరులు కలెక్టరు కార్యా లయ ప్రాంగణంలో జరిగిన గురుపూజోత్సవంలో పాల్గొని అవార్డు గ్రహీతలను అభినందించారు.సమాజానికి ఉపాధ్యాయులు మార్గదర్శకులని గురువులు లేని సమాజాన్ని ఊహించలేమని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పొన్నెబోయిన చెంచల బాబు యాదవ్ అన్నారు.గురువారం స్థానిక స్త్రీ శక్తి భవనం లో ఎంఇఒ 2తోట శ్రీనివాసులు అధ్యక్షతన ఏర్పాటుచేసిన ఉపాధ్యాయుల దినోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.

ప్రజాశక్తి-సంగం

స్థానిక హైస్కూల్లో హెడ్మాస్టర్ బుజ్జయ్య టీచర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్సీ విటపు బాలసుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి ఉపాధ్యా యులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీచర్స్ డే ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు తెలియ జేశారు. ప్రతి విద్యార్థి సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు.అనంతరం పాఠశాలలో మాజీ ఎంఎల్‌సి విటపు బాలసుబ్రహ్మణ్యంను, విద్యా కమిటీ చైర్మన్‌ను, ఉపాధ్యాయులను ఉపాధ్యా యేతర సిబ్బందిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ మంచికల పాటి మోహన్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

.ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలంలో ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా గురువారం బోగోలు మండల ంలో మండల స్థాయిలో ఉత్తమ ఉపా ధ్యాయిని, ఉపాధ్యాయులను సన్మానిం చారు.మండల విద్యాశాఖ అధికారులు నరసింహారావు జయమ్మలలు ఆధ్వర్యంలో బోగోలు మండలం నాగులవరం పాఠశాలకు చెందిన రోజా మణి , సి ,ఎల్ పురానికి చెందిన ఓ ,రేవతి , సిద్ధవరం గ్రామానికి చెందిన నరసింహారావు, జువ్వలదిన్నె గ్రామా నికి చెందిన టి రవి, పాత కడపాలెం చెందిన వి ఈశ్వర్ , సిహెచ్.చెన్నయ్య ,శ్రీహర్ లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించినటువంటి ఎంఈవోలు నరసింహారావు, జయమ్మ తో పాటు వివిధ పాఠశాలల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు పనిచేసే వృత్తి తపస్సు లాంటిదని బోగోలు మండలంలోని అక్కరాజువారి కండ్రిగలో ఏర్పాటుచేసిన ఎం ,కె ,ఎస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరస్పాండెంట్ సాధనాల మనోహర్ నాయుడు పేర్కొన్నారు. గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎం, కె ఎస్ , ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో టీచర్స్ డే వేడుకలను గురువారం ఘనంగా నిర్వహిం చారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి చినబాబు, పి వేణు, ఎన్ శ్రీనివాసులు, ఎం లావణ్య, ఆర్ వినయ కుమారి, ఉపాధ్యా యులు, సిబ్బంది, విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

బోగోలు మండలం, కడనూతల గ్రామంలోని రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో గురుపూజోత్సవం ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి,వి,ఎన్ రెడ్డి తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఈ కార్యక్రమం ఈసీఈ డిపార్ట్మెంట్, ఎన్ఎస్ఎస్ వలంటీర్ల ఆధ్వర్యంలో నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి, డాక్టర్ బి.రవీంద్రారెడ్డి లను ఘనంగా సన్మానిం చారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ కే రాజారెడ్డి , ఏవో ఆర్‌వి రమణారెడ్డి, ఈ, సి, ఈ హెచ్, ఓ డి సునీల్ రెడ్డి, అన్ని విభాగాలు అధిపతులు, అధ్యాప కులు, అధ్యాపకేతర సిబ్బంది తోపాటు ఎన్ఎస్ఎస్ సమన్వయ కర్త కిరణ్ కుమార్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు

టీచర్స్ డే సందర్భంగా రిటైర్ ప్రధానో పాధ్యాయులు కాటం వెంకటేశ్వర్ రెడ్డి గురువారం మండల విద్యాశాఖ అధికారి కార్యాల యంలో సాహుద్దిన్ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా మండల కేంద్రమైన వరికుంటపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఇఒ సాహుద్దిన్, రెండవ ఎంఇఒ రమణయ్యల ఆధ్వర్యంలో ఉపాధ్యా యులందరూ కలిసి విద్యార్థులతో టీచర్స్ డే వేడుకలు ఘనంగా జరుపు కున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా మండల వ్యాప్తంగాఉపాధ్యాయ దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు.జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులను ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. పోలిరెడ్డి పల్లి ఉన్నతపాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యా యులు ఉమా మహేశ్వరరావుజిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికకాగా, బ్రాహ్మ ణపల్లి బీసీ పాఠశాల ప్రధానో పాధ్యా యులు కలసపాటి రంగనాయకులు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడంతో పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. నందవరం ఉన్నతపాఠశాలలో ప్రధానో పాధ్యాయులు శ్రీనివాసులను, మరియు ఉపాధ్యాయులను, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, నందవరం ఆదర్శ పాఠశాల, మరియు పలు పాఠశాలల్లో విద్యా ర్థులు ఉపాధ్యాయులను ఘనంగా సన్మాని ంచారు. కార్యక్రమంలోమండల విద్యాశాఖ అధికారి 2 ధనలక్ష్మి, యూటీఎఫ్ మండల కార్యదర్శి కే సుధాకర్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి ఆత్మకూరు అర్బన్

సమాజ ఉన్నతికి చదువుతూనే సాధ్యమని దానికి బాటలు వేసేది గురువేనని అపస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుబ్బారెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆత్మకూరు పట్టణంలోని శ్రీధర్ గార్డెన్ లో అపస్మా ఆత్మకూరు నియోజకవర్గ శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం పలు పాఠశాల విద్యార్థులు పలు రకాల నత్యాలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అపస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుబ్బారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తులో బంగారు బాటగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. అనంతరం ముఖ్య అతిథులుగా పాల్గొన్న శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ అధినేత కంచి పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు ఆయా మండల స్థాయిలో మొదటి 5 స్థానాల్లో నిలిచిన వారికి వరుసగా రూ. 25 వేలు, 15 వేలు, 12 వేలు, 10వేలు, ప్రోత్సాహక అందజేశామని తెలిపారు.

ప్రతి పాఠశాలలో 550 మార్కుల పైన వచ్చిన మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ. 5వేలు ప్రోత్సాహక బహుమతి అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కేత వేణుగోపాల్ రెడ్డి , టిడిపి పట్టణ అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి అపస్మా రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ , ఈగ భాస్కర్ రెడ్డి , జిల్లా కార్యదర్శి రామ్మోహన్ రెడ్డి , నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు కోటేశ్వర్ రెడ్డి , మల్లికార్జున , మేధా స్కూల్ కరస్పాండెంట్ సుబ్బయ్య, శ్రీనివాస స్కూల్ కరస్పాండెంట్ సురేష్ బాబు, శ్రీమన్నారాయణ స్కూల్ కరస్పాండెంట్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పోలీసు స్టేషన్లో ఎస్పి ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-దగదర్తి:దగదర్తి పోలీస్ స్టేషన్ ను ఎస్పి జి కృష్ణ కాంత్ గురువారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలోని భౌగోళిక స్థితిగతులను పరిసరాలను స్టేషన్ పరిధిలోని హైవే,నేర, శాంతిభద్రతలను ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్లో ఎప్పటికప్పుడు రికార్డులు నమోదు చేయాలని సూచించారు. వినాయక చవితి సందర్భంగా గ్రామంలోని పెద్దలను కూర్చోబెట్టి సమావేశం నిర్వహించి శాంతి భద్రతలకు ఇబ్బందులు కలగకుండా పండగను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని అవగాహన కల్పించాలన్నారు. సెప్టెంబర్ 14వ తేదీన జరగనున్న నేషనల్ లోక్ ఆదాలత్ ను కక్షిదారులకు నోటీసులు జారీ చేయాలని వారు సద్వినియోగం చేసుకునేలాగా అవగాహన కల్పించాలన్నారు. దర్యాప్తులో ఉన్న కేసులను త్వరగా పూర్తి చేసి బాధ్యతలు న్యాయం చేయాలని సూచించారు ఆయన వెంట డిఎస్‌పి వెంకటరమణ, సిఐ పాపారావు, ఎస్ఐ జంపాని కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

బిట్రగుంట:పోలీసు స్టేషన్ల పరిధులు భౌగోళిక స్థితిగతులు, పరిసరాలను, పోలీసు స్టేషన్స్ మ్యాప్స్, చార్ట్ లను, స్టేషన్స్ పరిధిలో ఉన్న హైవే, నేర శాంతి భద్రతల పరిస్థితులను గురువారం ఎస్పి జి కృష్ణ కాంత్ ఆకస్మిక తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లలోని జి డి రిసెప్షన్, సెంట్రి ను పరిశీలించి, సిటీ ఫైల్స్, స్టేషన్ రికార్డ్స్ అప్డేట్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

ఉపాధ్యాయుడిపై ప్రిన్సిపల్‌కు ఫిర్యాదు

ప్రజాశక్తి-మర్రిపాడు: మండలంలోని నందవరం ఆదర్శ పాఠశాలలో ఇంటర్ విద్యార్థినిని కెమిస్ట్రీ ఉపాధ్యాయులు ఇటీవల కొట్టిన సంఘటన వెలుగులోకి వచ్చింది.విద్యార్థిని తల్లిదండ్రులకు చెప్పడంతో వారుప్రిన్సిపల్ కు ఫిర్యాదు చేశారు. తరచుగా కెమిస్ట్రీ మ్యాథ్స్ ఉపాధ్యాయులు విద్యార్థులపై దాడి చేస్తుం డ డంతో స్కూలుకు రావాలంటేనే వారు భయాందోళన చెందుతున్నారు. ప్రిన్సిపల్ వివరణ... విద్యార్థిని స్టడీ అవర్‌లో అటు ఇటు తిరుగుతుండగా కూర్చోమన్నామని పొరపాటున పరీక్షల ప్యాడ్ తగిలిందని ఉపాధ్యాయులు చెప్పారు. విద్యార్థినికి ఛాతిపై వాపు రావడంతో ప్రథమ చికిత్స అనంతరం మెడికల్ రూమ్ లో విశ్రాంతి తీసుకోవాలని సూచించామన్నారు .పాఠశాలలో జరిగిన ఘటనను డిప్యూటీ డిఇఒ, మండల విద్యాశాఖ అధికారికి తెలియజేశామన్నారు.అధికారులు ఉపాధ్యాయుడు, విద్యార్థిని వద్ద వాంగ్మూలం సేకరించాలని చెప్పారు. పాఠశాలలో ఇటువంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

ముగిసిన ఒక్కరోజు శిక్షణ

ప్రజాశక్తి-ఉదయగిరి:విపి ఏ , వి హెచ్ ఏ, ఎం ఏ ఓ ఒక్క రోజు సామర్థ్య పెంపు పై శిక్షణ లు ముగిశాయి. గురువారం స్థానిక పట్టణంలోని బిట్ -1 సచివాలయం రైతు భరోసా కేంద్రంలో ఉదయగిరి, సీతారాంపురం, దుత్తలూరు, వరికుంటపాడు, మర్రిపాడు మండలాల్లో ని సచివాలయం పరిధిలో పనిచేసే సిబ్బందికి ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వనరుల కేంద్రం ఏ డి ఏ మారుతి దేవి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పంటల సామర్థ్యం పై అవగాహన కలిగి ఉండాలన్నారు. పకతి వ్యవసాయం, వరి, పప్పు ధాన్యాల సాగు, కలుపు నివారణ, పురుగుమందుల వాడకం ,ఎరువుల యాజమాన్యం తదితర అంశాలపై విఫలంగా వివరించారు. ప్రస్తుత సీజన్లో సాగులో ఉన్న పంటలపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు.

వ్యాక్సినేషన్ పరిశీలన

ప్రజాశక్తి-సంగం: మండలంలోని దువ్వూరు గ్రామంలో జరుగుతోన్న అడల్ట్ బీసీజీ వ్యాక్సినేషన్‌ను జిల్లా అదనపు వైద్యాధికారి డాక్టర్ ఖాదర్ వలీ పరిశీలించారు.సిబ్బందికి పలు సూచనలు చేశారు.అడల్ట్ బీసీజీ వ్యాక్సినేషన్ పై అవగాహన కల్పించాలని సూచించారు.అనంతరం సంగం పి హెచ్ సి ను తనిఖీ నిర్వహించి..రికార్డులు పరిశీలించారు. జిల్లా లో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉన్నామని తెలిపారు.ఆ దిశగా గ్రామాలలో ఫీవర్ సర్వే నిర్వహిస్తున్నామన్నారు.కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాసులు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చెంచలబాబు యాదవ్

చంద్రబాబును విమర్శించే హక్కుజగన్ కు లేదు

ప్రజాశక్తి-ఉదయగిరి: చంద్రబాబును విమర్శించే నైతిక హక్కు జగన్‌కు లేదని టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి పొన్నెబోయిన చెంచల బాబు యాదవ్ విమర్శించారు.గురువారం స్థానిక పొన్నెబోయిన చెంచురామయ్య అతిథి గహంలో చెంచల బాబు యాదవ్ మాట్లా డుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును విమర్శించే నైతిక హక్కు జగన్మోహన్ రెడ్డికి లేదని పేర్కొన్నారు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఇరిగేషన్ పనులు చేయించకపోవడంతోనే వర్షాల వల్ల పెద్ద విపత్తు జరిగిందని వివరించారు జగన్మోహన్ రెడ్డి లా కాకుండా చంద్రబాబు నాయుడు దగ్గరుండి బాధితులను ఆదుకుం టున్నారని తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు బయన్న, మైనార్టీ నాయకులు రియాజ్, నరసింహులు, రాజా, శివ, నాయకులు పాల్గొన్నారు.

కీచక ఉపాధ్యాయుడు మాకొద్దు

ప్రజాశక్తి-కోవూరు:పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పాల్సిన తెలుగు ఉపాధ్యాయుడే వారిపట్ల అసభ్యకరంగా ప్రవర్తించటం జరుగుతుందని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. అలాంటి ఉపాధ్యాయుడు మాకొద్దు అని పిల్లలు, తల్లి తండ్రులు పాఠశాల ముందు గురువారం నిరశన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. తెలుగు టీచర్ సునీల్ రోజు మా పిల్లలపట్ల చెప్పలేని భాషలో తిట్టడం, అసభ్యకరంగా మాట్లాడటం జరుగుతుందని ఈ విషయం పై పలు మార్లు ప్రధానోపాధ్యాయునికి చెప్పిన పలితం లేదన్నారు. అందువల్లనే నిరసన చేయడం జరిగిందన్నారు. ఈ విషయంలో జిల్లా అధికారులు చొరవచూపి న్యాయం చేయాలనీ కోరుతున్నామన్నారు.. ఉపాధ్యాయుల దినోత్సవం నాడే ఇలాంటి సంగటన జరగడం తో అందరు ముక్కున వేలువేసుకుంటున్నామనారు. వాస్తవానికి ఈరోజు పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయులందరిని సన్మానించడం కోసం అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. అది గమనించిన కొందరు ఉపాధ్యాయులు దానికి అంతరాయం కలిగించారని అక్కడ పని చేస్తున్న ఉపాద్యయులే చర్చించుకుంటున్నారని తెలిపారు. మండలంలోని గుమ్మలదిబ్బ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడు సునీలు మాకొద్దు అని అక్కడే పనిచేస్తూ పనిసర్దుబాటులో బాగంగా సాయి అనే ఉపాధ్యాయుడును పంపటం జరిగింది. అయితే అధికేవలం కొద్దిరోజులే అయినప్పటికీ సునీల్ వస్తే తాము పాఠశాలకు రాము అని పట్టుబడ్డారు. ఈ విషయం పోలీస్‌లకు తెలియడంతో అక్కడ ఎటువంటి గొడవలు జరగకుండా చూశారు. ఉపాధ్యాయుల దినోత్సవం నాడు ఇలాజరగడం చర్చనీయాంశమైంది . ఆపాఠశాలలో ఉపాధ్యాయుల మధ్య ఆదిపత్య పోరు జరుగుతుంది.గతంలో ఇక్కడ జరిగిన కొన్ని అవకతవకలకు రికార్డులు తారుమారు జరిగాయని జిల్లా అధికారులకు ఫిర్యాదులందాయి. దీనిపై అప్పటి డిఇఒ కూడా విచారణ చేయడం జరిగింది. ఈ పాఠశాలలో వర్గపోరు కారణంగా మధ్యలో విద్యార్థులను బలిపశువులుగా మార్చేస్తున్నారు.

నినాదాలు చేస్తున్న దృశ్యం

మట్టి గణపతులను వాడాలి

ప్రజాశక్తి-కావలి.

ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలను పూజించాలని సొసైటీ ఫర్ సోషల్ చేంజ్ డైరెక్టర్ కూనం తాతిరెడ్డి పేర్కొన్నారు.వినాయక చవితికి ఉపయోగించే ప్రకృతికి ప్రతిరూపమన్నారు. మట్టి వినాయకుడిని మాత్రమే పూజించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడినట్లు అవుతుందన్నారు.ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ కారణంగా వాతావరణ కాలుష్యంపెరుగుతుందన్నారు.

.ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో చేసిన వినాయ కుడిని నిమజ్జనంచేస్తే నీళ్ళుపూర్తిగా కలుషితమైపోతాయన్నారు.. మట్టి వినాయకుడితో అయితే కాలుష్యం అనే ప్రశ్నే ఉండదన్నారు. ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలనే పూజించాలని తాతిరెడ్డి పిలుపునిచ్చారు.

కావలి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

H.M.O.P.No.85/2023

Between :

అగ్ని వెంకటేశ్వర్లు - పిటిషనర్

వర్సెస్

అగ్ని సావిత్రి,

మరియు ఇతరులు - రెస్పాండెంట్స్

నోటీసు

To,

నల్లగొండ్ల లాజర్, S/o **వెంకట సుబ్బయ్య,** హిందూ, వయసు 38 సం, R/o అల్లూరు సెటిల్మెంట్, అల్లూరు (గ్రా/మం). SPSR నెల్లూరు జిల్లా. అనువారికి, ఈ నంబరున పిటిషనర్ U/S 13(1) (i) (ia) (ib) of Hindu Marriage Act 1955 ప్రకారం పై కోర్టులో పిటిషన్ దాఖలు చేసుకున్నందుకు గాను, మీకు నోటీసునిమిత్తం **తే.17-09-2024ది.** కివాయిదా వేయబడి ఉన్నది. సదరు వాయిదా రోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరై, మీకు గల ఆక్షేపణలు తెలుపుకోవలసి నది. లేనియెడల మీ పరోక్ష మందు ఎక్స్ పార్టీగా తీర్మానించబడును.

వాయిదా : **17-09-2024**

ఇట్లు

పోట్లూరు శ్రీనివాసులు, B.Sc., B.L.,
పిటిషనర్ తరుపు న్యాయవాది, అడ్వకేట్, కావలి.
SPSR నెల్లూరు జిల్లా.